# నవభూమి

## జిల్లా అనుబంధం

10 జనవరి,2025 శుక్రవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in




## అంతర్జాతీయ స్కేటర్ జెస్సి రాజ్‌కు

# భారత ప్రభుత్వం పురస్కారం

- రాష్ట్రపతి భవనంలో పురస్కారం అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏకైక విజేతగా జోగన్నపాలెం విద్యార్థిని జెస్సిరాజ్






**దెందులూరు .జనవరి 9 నవభూమి** తన కృషి నిరంతర సాధన పట్టుదలతో అంతర్జాతీయ స్కేటర్గా భారత ప్రభుత్వ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి మురుము చేతుల మీదుగా అందుకొని ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన మాత్రపు రాజారావు. సూర్యకాంతమ్మకుమారుడు సురేష్ రాధా దంపతుల కుమార్తె మాత్రపు రాధ దేశవ్యాప్తంగా జోగన్నపాలెం తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టను ఇనుమడింప చేసింది.విజయవాడ ఎన్ఎంఎస్ పాఠశాలలో జస్విరాజ్ తొమ్మిదవ తరగతి చదువుతుంది 9 వ ఏట నుంచి స్కేటింగ్ లో ఆసక్తి కలగడం శిక్షణ వైపు మొగ్గుచూపుడంతో గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించి కోచ్ సింహాద్రి వద్ద శిక్షణ ఇప్పించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో స్కేటింగ్లో 50 పథకాలను జెస్సిరాజ్ సాధించింది. ఈ సంవత్సరం డిసెంబర్ 25న ఆసియా కప్ ప్రపంచ కప్ పోటీల్లో విజయం సాధించి భారతదేశం క్రీడా ఖ్యాతిని ఖండాంతరవ్యాప్తి చేసింది న్యూజిలాండ్ లో జరిగిన ప్రపంచ ఓషియాన పసిఫిక్ కప్పు ఛాంపియన్షిప్ 20 24 లో తనకంటే పెద్దవాళ్లతో తలపడి ప్రపంచ క్రీడాకారులను వెనక్కి నెట్టి భారతదేశానికి బంగారు పతకాన్ని సాధించింది.జెస్సి రాజ్ ప్రతిభను అంతర్జాతీయ విజయాన్ని గుర్తించి గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2%శీ%25 కు సిఫారసు చేశారు. భారత ప్రభుత్వం జనవరి 26న భారత రాష్ట్రపతి కార్యాలయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డును ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. భారత ప్రధాని మోడీ అభినందన భారత ప్రధాని నరేంద్ర మోడీ స్కేటింగ్లులో జెస్సిరాజ్ సాధించిన అవార్డు ప్రతిభను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.తల్లి ప్రోత్సాహం కోచ్ శిక్షణతోనే...తనలోని స్కేటింగ్ పట్ల ఆసక్తిని తన తల్లి రాధ తండ్రి సురేష్ గమనించి ప్రోత్సహించి శిక్షణ ఇప్పించారని జెస్సిరాజ్ అన్నారు తన తల్లి రాధాఅథ్లెట్స్ లోనేషనల్ విన్నర్ కావడం తనలోని క్రీడా ఆసక్తిని గమనించి ప్రోత్సహించటం తన తాత ఉపాధ్యాయుడు రాజారావూ సూర్యకాంతమ్మ నిరంతర పర్యవేక్షణ ప్రోత్సాహంతో తాను భారతదేశానికి స్కేటింగ్లో బంగారు పథకాన్ని అందించటానికి దోహద పడిందన్నారు తన కోచ్ సింహాద్రి అత్యున్నత శిక్షణ ప్రోత్సాహం తాను ఎన్నటికీ మరువలేనని సంతోషం వ్యక్తం చేసింది.ప్రముఖుల అభినందన జెసి రాజుకు భారత ప్రభుత్వం వరల్డ్ స్టేట్ ఓషియాన పసిఫిక్ కప్ ఛాంపియన్షిప్ విభాగంలో అవార్డు ఇవ్వడం పట్ల దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ జోగన్నపాలెం గ్రామ సర్పంచ్ పసుమర్తి రాజేశ్వరి మాజీ సర్పంచ్ పసుమర్తి ప్రభాకర్ రావు.సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ పసుమర్తి మధు అభినందించారు




## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు

# తొలిసారిగా

### స్వర్గీయ నందమూరి తారకరామారావు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు

**దెందులూరు జనవరి 9 నవభూమి** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమతో పాటు బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి కేవలం ఆరు నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఆంధ్రుల ఆరాధ్య దైవం. ఇప్పటికీ ఎప్పటికీ అత్యంత ప్రజాదరణ కలిగిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పనిచేసిన నందమూరి తారకరామారావు యుగపురుషుడు అని టిడిపి దెందులూరు నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సాధికారక సంఘం అధ్యక్షుడు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు.

గురువారం దెందులూరు మండలం నాగుల దేవునిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. టిడిపి సీనియర్ నేత వెన్నమనేని రాజా. తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్. వీరంకి నన్నపనేని ప్రసాద్ .పూజారి రాజశేఖర్ .జనసేన నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ పూజారి వెంకటరత్నం నాయుడు. మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ.టిడిపి నాయకులు మద్దాల జయానందరాజు. పూజారి దుర్గారావు. తదితరులు ఆధ్వర్యంలో ఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రి అయిన స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆయన సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ తో పాటు తమంత బీసీల పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**విశాఖపట్నం-నవభూమి:** ఆంధ్రప్రదేశ్‌ను ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని, ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు చెప్పారు. విశాఖపట్నంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జరుగుతున్న రెండు రోజుల ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సు-2025కు ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ప్రపంచవ్యాప్తంగా భారతీయలు అత్యధిక సంఖ్యలో విమాన ప్రయా ణం చేస్తున్నా సొంతంగా ప్రయాణికుల విమానం తయారు చేసుకోలేని స్థితిలో ఉన్నామని, రాబోయే ఐదేళ్లలో ఆ లోటు తీర్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. "ఇప్పుడు ఐటీ రంగంలోకి డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివి అనేకం వచ్చాయి. ఈ టెక్నాలజీని ఉపయోగించని రంగం లేదు. ప్రపంచ సమస్యలకు ఏ మారుమూల ప్రాంతం నుంచైనా టెక్నాలజీతో పరిష్కారాలు చూపించవచ్చు. ఏపీ కూడా అందులో అగ్రస్థానంలో ఉండాలి. ముఖ్యమంత్రి కలగంటున్న విజన్-2047 స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే దానికి డీప్ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుంది. విమానయాన రంగం గత పదేళ్లలో ఎంతగానో అభివృద్ధి సాధించింది. భూమి అందుబాటులో ఉంటే ఏడాదిన్నర కాలంలో ప్రపంచస్థాయి విమానాశ్రయం నిర్మించే స్థితికి భారతదేశం చేరింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి సంబంధించి ఎవరికి కొత్త ఆలోచనలు వచ్చినా వాటిని స్టార్టప్పుగా స్వీకరిస్తాం. ఇదే వేదికపై నుంచి ఆహ్వానిస్తున్నాం. వంద శాతం దేశీయ డ్రోన్ల తయారీని ప్రోత్సహిస్తున్నాం. దీనికి ప్రత్యేకంగా పీఎల్ఐ పథకం పెట్టి రూ.120 కోట్లు కేటాయించాం. డ్రోన్ పరికరాల దిగుమతిపై నిషేధం కూడా విధించాం" అని రామ్మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎస్‌టీపీఐ అదనపు డైరెక్టర్ సతీశ్, సదస్సు నిర్వాహకులు శ్రీధర్ కొసరాజు పాల్గొన్నారు.

**మెడ్‌టెక్ జోన్‌లో తొలి ఏఐ సెజ్: మెడ్‌టెక్**

ప్రపంచంలో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే తొలి ప్రత్యేక ఆర్థిక మండలి (ఏఐ-ఎసఈజెడ్) విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపక సీఈఓ జితేంద్రశర్మ తెలిపారు. డీప్ టెక్నాలజీ సదస్సు-2025లో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో ప్రపంచంలో రోజుకు 12 లక్షల ఆర్‌టీపీసీఆర్ కిట్లు వినియోగించగా, అందులో 11 లక్షలు మెడ్‌టెక్ జోన్‌లో తయారైనవి అని చెప్పారు. దీనికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన విజన్ కారణమన్నారు. ప్రపంచంలో సీటీ స్కానర్ తయారీ కంపెనీలు 4 ఉంటే ఒకటి ఇక్కడే ఉందన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌కి ఎంపికైన దెందులూరు హైస్కూల్‌ఉపాధ్యాయురాలు బిఎస్ఎన్‌కే కళ్యాణి





**దెందులూరు .జనవరి 9నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ మురళీ రిసార్ట్స్‌లో జనవరి 7, 8 తారీఖు లలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో టీచర్ల విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా సైన్స్ ఫేర్ కు దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేస్తున్న బిఎస్ఎన్ కే కళ్యాణి ఎంపికైంది. ఈమె ఈనెల 20 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి వెళ్లి అక్కడ సైన్స్ ఫెయిర్ లో కల్యాణి. పాల్గొనున్నారు. ఈ సందర్భంగా దెందులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం మల్లికార్జున రావు స్టాఫ్ సెక్రటరీ సిహెచ్ ఆశీర్వాదం. ఉపాధ్యాయులు జి నారాయణ. పల్లారెడ్డి . లావణ్య. సుధీర్. పద్మజా కుమార్. భాస్కర్ ప్రసాద్. గుమస్తా గొల్లపూడి వెంకటేశ్వరరావు. ప్రభు పాల్ తదితరులు కళ్యాణిని ఘనంగా సన్మానించారు

## రైతుసంఘం జిల్లా నాయకులు గంగన్నగూడెం గ్రామ ప్రముఖులు ముసునూరు సీతారామయ్య మృతి

### కుటుంబ సభ్యులు పరామర్శించిన పలువురు ప్రముఖులు

**దెందులూరు జనవరి 9 నవభూమి** సమైక్యాంధ్ర ఉద్యమంతో పాటు రైతులకు సాగునీరు అందిలా చూసేందుకు ప్రతి రైతుకు అందెందుకు ఎన్నో పోరాటాలు చేసి అధికారుల . ప్రజా ప్రతినిధుల మన్నులను పొందిన దెందులూరు మండలం గంగన్న గూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు. రైతు సంఘం నేత. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసునూరి సీతారామయ్య. మృతి చాలా బాధాకరమని మాజీ మంత్రి మాజీ ఎంపీ మాగంటి బాబు అన్నారు. గురువారం దెందులూరు మండలం గంగన గూడెం గ్రామం ఆయన నివాసంలో సీతారామయ్య కుమారులు ముసునూరి సాంబశివరావు ముసునూరి వెంకటేశ్వరరావు. కుమార్తెలను మాగంటి బాబుతో పాటు మాజీ ఎంపీపీ చల్లా పలువురు ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యుల పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.ఆయన గ్రామాల్లో చెరువులు సాగునీటి కాలువల అభివృద్ధి సంక్షేమానికి ఎన్నో పోరాటాలు చేయడంతో పాటు పలువురు జిల్లా కలెక్టర్లకు ఇరిగేషన్ అధికారులకు నీటి సమస్యను పరిష్కరించడంలో రైతులకు సక్రమంగా నీరు వెళ్లాలంటే ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే దానిపై పలు సూచనలు సలహాలు ఇచ్చి పేరు సంపాదించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మృతితో పలువురు వారి కుటుంబ సభ్యులు వారి కుమారులను పరామర్శించి సానుభూతి తెలిపారు.



### దెందులూరు- శ్రీరామవరం రైల్వే గేటు స్థానంలో

# ఫ్లైఓవర్ నిర్మించాలి

- కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే చింతామనేని.ఎంపీ మహేష్ యాదవ్‌ల సహకారంతో
- ఫ్లైఓవర్ సాధ్యమవుతుందని నమ్ముతున్నాం
- దెందులూరు ఫ్లై ఓవర్ సాధన సమితి అధ్యక్షులు మద్దాభూషణం







**దెందులూరు జనవరి 9 నవభూమి** దెందులూరు- శ్రీరామరం రైల్వే గేట్ స్థానంలో వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి ఫ్లై ఓవర్ ను నిర్మించి మెట్ట గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని 15 గ్రామాల ప్రజలు ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నారు. దీనికి తోడు దెందులూరు మండలం రామారావు గూడెం గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు. దెందులూరు రైల్వే ఫ్లైఓవర్ సాధన సమితి అధ్యక్షులు మద్దాభూషణం సైతం ఫ్లైఓవర్ నిర్మాణానికి విస్తృతంగా ప్రజాప్రతినిధులు అధికారుల చుట్టూ నిత్యం తిరుగుతూనే ఉన్నారు .జిల్లా కేంద్రమైన ఏలూరుకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ద్వారకాతిరుమల చిన్న తిరుపతి పుణ్యక్షేత్రం ఉంది. ఏలూరు దెందులూరు పంగిడిగూడెం దెందులూరు దాటిన తర్వాత విజయవాడ విశాఖపట్నం రైల్వే మెయిన్ లైన్ కలదు. ఆ లైన్ లో ఎల్ సి నెంబర్ 354 రైల్వే ఉంది. గేటు ఇరువైపులా పరిశ్రమలు మోడరన్ రైస్ మిల్లులు ధాన్యపు గోదాములు కొబ్బరి పామాయిల్ తగిత పంటలు గేటు 5 నిమిషాలకు ఒకసారి నిమిషాలకోసారి పడి మూడు నాలుగు రైలు వెళ్లే వరకు గేటు తీయనందున రవాణా వ్యవస్థ కుదేలయ్యి సుమారు 30 మెయిన్ శివారు గ్రామాలు తీవ్రంగా నష్టపోతున్నాయి .మా మెట్ట ప్రాంత అభివృద్ధికి ఎల్సీ రైల్వే గేటు నెంబర్ 354 తీవ్ర ఆటంకంగా మారింది .ఆర్ఓబి నిర్మిస్తేనే మా ప్రాంతం అభివృద్ధి అవుతుందనే భావనతో 2015 సంవత్సరంలో విజయవాడ క్యాంపు కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మద్దాభూషణం. కాలి మని రాజు.డి రాజు కారము నాగరాజు పెదపాటి శ్రీను తదితరులు ఆర్ఓబి నిర్మాణానికి చర్యలుగా తీసంకొమ్మని విజ్ఞాన పత్రం అందజేశారు .2013 వ సంవత్సరంలోనే ఆర్ అండ్ బి జిల్లా కలెక్టర్ రైల్వే అధికారులకు ఆర్ఓబి గురించి విజ్ఞాన పత్రాలు ఇవ్వగా 2014న ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ రైల్వే శాఖ వారికి ఆర్ఓబి మంజూరు కొరకు లేఖ రాశారు. రైల్వే వారు 172 2020 మంజూరు చేసి 2022న కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ ఒప్పందం చేసుకొని పని ప్రారంభించగా రైల్వే గేటు స్థానంలో అండర్ లో బ్రిడ్జిపాస్ వల్ల మాకు ఉపయోగం లేదని ఫ్లై ఓవర్ నిర్మించాలని 23 సంవత్సరంలో రైల్వే గేట్ స్థానంలో అండర్ పాస్ నిర్మాణం రద్దు చేయమని అందులో భారీ వాహనాలు ప్రయాణించలేవని దాన్ని రద్దుపరిచి దాని స్థానంలో ఆర్ఓబి ఫ్లైఓవర్ నిర్మించమని మండల తహసిల్దార్ దెందులూరు వారి ద్వారా కలెక్టర్ గారికి రైల్వే శాఖ వారికి లేఖ రాసి అండర్ పాస్ రద్దు చేయించాము. దీనిపై రైల్వే శాఖ ఏలూరు 2023న ఆర్ఓబి ఆవశ్యత గురించి ఏలూరు జిల్లా కలెక్టర్ గారికి లేఖ రాశారు. చర్యలు లేనందున 2024 సంవత్సరంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి ఆర్ఓబి మంజూరు చేయించమని ఫ్లైఓవర్ సాధన సమితి అధ్యక్షుడైన మద్దబోషణంతో పాటు సభ్యులతో రైల్వే బోర్డు మెంబర్ ముమ్మడి సక్కు కుమారి ముమ్మిడి చింతయ్య తదితరులను విజ్ఞాపన పత్రం అందజేశాము. మంజూరు చేస్తామని వారు ఎంపీ హామీ ఇచ్చి ఉన్నారు. 18 11 2024న విజయవాడ రైల్వే డివిజనల్ ఇంజనీర్ గారికి విజ్ఞాపన పత్రం అందజేశాము ఆర్ఓబి మంజూరు గురించి 22 న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ హైదరాబాదు వారికి లేఖ రాసి పోస్టులో పంపాము 2017 న ఇదే విషయంపై రామారావు నుండి దెందులూరు వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై ధర్నా చేశాము. కొన్ని పత్రికలలో సైతం చాలా కథనాలు వచ్చాయి. దీనితోపాటు టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ను ప్రజాదర్బార్లో కలిసి బ్రిడ్జి ఫ్లై ఓవర్ సాధనకు కృషి చేయాలని కోరడం జరిగిందని భూషణం తెలిపారు. ఇప్పటికీ దెందులూరు ఫ్లైవ ఓవర్ పోరాట సమితి అధ్యక్షుడు మద్దా భూషణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే దెందులూరు రైల్వే గేట్ స్థానంలో ఫ్లైఓవర్ నిర్మించాలని గ్రామస్తులు అందరూ డిమాండ్ చేస్తున్నారు

# అధికారులపై సీఎం సీరియస్

**తిరుపతి-నవభూమి:** వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో అధికారుల తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాధ్యత లేదా?.. తమాషా అనుకుంటున్నారా? అంటూ తీవ్ర స్వరం వినిపించారు. ఐదుగురు అధికారులపై అక్కడికక్కడే వేటు వేశారు. ఆరుగురిని బలిగొన్న తొక్కిసలాట ఘటన జరిగిన తిరుపతిలోని బైరాగిపట్టెడ కేంద్రం వద్ద విధుల్లో విఫలమైన డీఎస్పీ రమణకుమార్, ఆ కేంద్రం ఇంచార్జి, టీటీడీ గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. పర్యవేక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈవో గౌతమి, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీధర్‌ను బదిలీ చేస్తున్నట్టు వెల్లడించారు. చంద్రబాబు గురువారం మ?ధ్యాహ్నం విజయవాడ నుంచి విమానంలో తిరుపతి విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడినుంచి నేరుగా బైరాగిపట్టెడ చేరుకుని, టోకెన్ల జారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్విమ్స్ పద్మావతి ఆస్పత్రి చేరుకుని తొక్కిసలాటలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అటు తర్వాత టీటీడీ పరిపాలనా భవనం చేరుకుని అధికారులతో సమావేశమై సమీక్షించారు. చివరగా సాయంత్రం అక్కడే మీడియాతో సమావేశమయ్యారు.

'బుధవారం విశాఖలో ప్రధాని రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడులతో పలు ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసిన కార్యక్రమంలో పాల్గొని సంతోషంగా విజయవాడ తిరిగి వచ్చీ రాగానే తిరుపతి ఘటన తెలియడంతో మనసు వికలమైంది. అందుకే వెంటనే బయల్దేరి తిరుపతి వచ్చాను. దిద్దుబాటు నిర్ణయాలు, చర్యలు తీసుకునే ముందు ప్రత్యక్షంగా లోటుపాట్లు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఘటనా స్థలాన్ని పరిశీలించాను. గాయపడిన వారితోనూ, అధికారులతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను.తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన ఆరుగురి కుటుంబాలకు టీటీడీ నుంచీ రూ. 25 లక్షలు వంతున ఆర్థిక సాయం తక్షణం అందజేస్తాం. మృతుల కుటుంబాలలో ఇంటికి ఒకరికి చొప్పున టీటీడీలో కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తమిళనాడుకు చెందిన మృతురాలి కుటుంబంలో ఒకరికి ఆ రాష్ట్రంలోని టీటీడీ సంస్థల్లో ఎక్కడైనా ఉద్యోగం ఇస్తాం. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన తిమ్మక్క, ఈశ్వరమ్మ అనే మహిళలకు రూ. 5 లక్షలు తక్షణమే ఆర్థిక సాయం అందజేస్తాం. వారు కోలుకునేదాకా మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందిస్తుంది. సాధారణ గాయాలతో చికిత్స పొందుతున్న 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున తక్షణ సాయం అందిస్తున్నాం. చికిత్స పొందుతున్న వారు గాయపడినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రీవారిని దర్శించుకునే తిరిగి వెళతామని పట్టుదల వ్యక్తం చేశారు.

# దెందులూరులో ఆధార్ క్యాంప్‌ని పరిశీలించిన పెదపాడు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్

**దెందులూరు జనవరి 9 నవభూమి** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఆధార్ కార్డులు సమస్య లేకుండా దెందులూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడి చిన్నారుల కోసం ఉచిత ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నామని శ్రీ శిశు సంక్షేమ శాఖ పెదపాడు మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ అన్నారు. దెందులూరు మండలం దెందులూరు ఎస్ఎంఆర్ నగర్ లోని గ్రామ సచివాలయంలో నెరవేస్తున్న ఆధార్ క్యాంప్ ను దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మతో కలిసి ఆధార్ క్యాంపును పరిశీలించారు. ఆయన వెంట దెందులూరు అంగన్వాడీ టీచర్లు లక్ష్మి ,రంగమ్మ, సుజాత తదితరులు ఉన్నారు









## రాప్తాడు నియోజకవర్గంలో రోడ్డు

# సమస్యల్ని లేకుండా చేస్తాం

- రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పేరూరు చెరువుపై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తాం
- ఇప్పటికే అన్ని మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి

**అనంతపురం జనవరి 09 నవభూమి** రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం, నసనకోట పంచాయతీ, ముత్యాలంపల్లి గ్రామం నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న పనుల్ని పరిటాల శ్రీరామ్ తో కలసి ఆమె పరిశీలించారు. సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో 75లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనుల్ని చేపట్టారు. ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తైన నేపథ్యంలో రోడ్డు నాణ్యతను వారు పరిశీలించారు. అలాగే ముత్యాలంపల్లి గ్రామంలో కీ శే పరిటాల రవీంద్ర నిర్మించిన కమ్యూనిటీ భవణానికి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. ఎగువపల్లి నుంచి పి.ఆర్.కొట్టాల వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు గురైన నేపథ్యంలో దాదాపు 2.70కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతున్నట్టు పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును వారిరువురు స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. బోయలు, కురుబలు, ముస్లింలు, బలిజలు తమ ఆరాధ్యంగా ఉన్న వాల్మీకి, కనకదాసు, టిప్పు సుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాల్ని ఏర్పాటు చేయాలని పరిటాల శ్రీరామ్ గారిని, ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. అలాగే పార్క్ తరహాలో అభివృద్ధి చేస్తే చిన్న పాటి పర్యాటక కేంద్రంగా ఉంటుందన్నారు. దీనిపై పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత





ఐదేళ్లుగా గ్రామాల్లో రోడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని.. ప్రధాన్యత వారిగా పనులు చేపడుతామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## ఏపీ పోస్టల్ సర్కిల్లో జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్

# అరుదైన రికార్డ్ నమోదు

- 32 లక్షల ప్రీమియం సేకరించి ఏపీ సర్కిల్లో ప్రథమ స్థానం
- జిల్లా పోస్టల్ సూపర్డెంట్ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దెందులూరు. జనవరి 9 నవభూమి** ఏపీ పోస్టల్ సర్కిల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పోస్టల్ సబ్ డివిజన్ అరుదైన రికార్డ్ ను నమోదు చేసింది. 32 లక్షల రూపాయలు ప్రీమియం సేకరించి ఏపీ పోస్టల్ సర్కిల్లో ప్రథమ స్థానం సాధించారు. ఏలూరు సర్కిల్లో 67 లక్షల సేకరించగా 62 మంది జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోస్టల్ సిబ్బంది 32 లక్షల రూపాయలు ప్రీమియమును సేకరించారు. గురవాయి గూడెం మానవతా కళ్యాణమండపంలో జంగారెడ్డిగూడెం ఎస్పీ పోస్టల్ డి శ్రీనివాస్ జంగారెడ్డిగూడెం పోస్ట్ మాస్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో 62 మంది పోస్టల్ ఉద్యోగులకు ఏలూరు జిల్లా పోస్టల్ సూపరెంటెంట్ సురకత్తుల శ్రీఖర్ బాబు జంగారెడ్డిగూడెం ఏ ఎస్ పి కే శ్రీనివాస్ ఏలూరు ఎస్ పి డి శ్రీనివాస్ సౌత్ ఐపి శ్రీకాంత్ నార్త్ ఐపి దుర్గారావు జంగారెడ్డిగూడెం పోస్టుమాస్టర్ గంగాధర్ ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏలూరు జిల్లా పోస్టల్ సూపర్డెంట్ స్వరకత్తుల శేఖర్ బాబు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోస్టల్ ఉద్యోగుల కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఏపీ పోస్టల్ సర్కిల్లో ప్రథమ స్థానం సాధించిన జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ పోస్టల్ స్టాఫ్ క్రమశిక్షణ ఐకమత్యం ప్రణాళిక జిల్లాలో పోస్టల్ సిబ్బంది అందరికీ మార్గదర్శకం అవుతుందన్నారు.ఏ రంగంలోనైనా కష్టించి





పనిచేస్తేనే గుర్తింపు దానంతటట అదే లభిస్తుంది అన్నారు పోస్టల్ శాఖ అమలు చేస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా పోస్టల్ సూపర్డెంట్ శ్రీకర బాబుకు సత్కారం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ స్వరకత్తుల శ్రీఖర్ బాబును ఏఎస్పీలు ఐపీలు జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోస్టల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# ఎస్ యానం బీచ్ అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఎమ్మెల్యే ఆనందరావు





**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం బీచ్ అభివృద్ధి పనులు సంక్రాంతి సంబరాలు ఏర్పాటు గురువారం అంబేద్కర్ పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పరిశీలించి రోడ్లు మౌలిక సదుపాయాలు చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో డి ఈ రాజ్ కుమార్, డీసీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, అయితబత్తుల రాజశేఖర్, పల చోళ్ళ పద్మనాభం, పలచోళ్ళ గోపి, అయితా బత్తుల అజయ్, పినిశెట్టి సురేష్, మాగాకు శ్రీను, పలచొళ్ల బుజ్జి, మండే వెంకటేశ్వరరావు, ఉల్లిశెట్టి దొరబాబు, అయితాబత్తుల మీరా కుమార్, అధికారులు పాల్గొన్నారు

# సెంట్రల్ సిల్క్ బోర్డ్ సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జనవరి 09 నవభూమి** బెంగళూరులోని రాడిసన్ బ్లూ హొటల్‌లో జరిగిన సెంట్రల్ సిల్క్ బోర్డు సమావేశంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టు పరిశ్రమ అభివృద్ధికి అనేక కీలక అంశాలు ప్రస్తావించి, వాటిపై వినతి పత్రాలు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సమర్పించాను. రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని. రైతులకు ఇన్సెంటివ్ అందించాలని.- రీలింగ్ యూనిట్ మెషిన్లకు జీఎస్టీ రద్దు చేయాలని.- రేకుల షెడ్డు నిర్మాణ నిధులను ?4.5 లక్షల నుంచి ?10 లక్షల వరకు పెంచాలని. హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్‌కు ?8 కోట్లు, పలమనేరు పట్టు గూళ్ల మార్కెట్‌కు ?5 కోట్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ సిల్క్ బోర్డు వైస్ చైర్మన్ ని అనంతపురం ఎంపీ , సిల్క్ బోర్డ సభ్యులు కలసి, రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం విస్తృత నిధుల మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు .పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.



## శ్రీ వివేకానందలో కాంతి..

# ముందస్తు సంక్రాంతి




**ఆదోని,జనవరి9(నవభూమిప్రతినిధి):** స్థానిక వివేకానంద ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఉత్సాహానికి మారుపేరుగా వేడుకలు నిలిచాయి. సంక్రాంతి సంబరాలలు పాఠశాల కరస్పాండెంట్ మేసా రాజేంద్రకుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి. పాఠశాల ఆవరణ అందమైన పండుగ రంగులతో కళకళలాడిరది. పల్లె జీవనాన్ని ప్రతిబింబించే కట్టెల మంట (భోగి), ముగ్గులతో అలంకరించిన ప్రాంగణం, గోపురాలతో ముస్తాబైన వేదిక సంక్రాంతి ఉత్సవాలకు ప్రత్యేకతను తెచ్చాయి. విద్యార్థుల కళా ప్రదర్శనలు, పల్లె జానపద నృత్యాలు, హరిదాసుల గేయాలు ప్రేక్షకులను మయిమరిపించాయి. ప్రత్యేకంగా నిర్వహించిన గంగిరెద్దుల ఆట, కోడిపందాలు, కాయకల్ప కార్యక్రమాలు విద్యార్థుల్లో గ్రామీణ సంస్కృతిపై ఆరాధన భావాన్ని పెంచాయి. ఆట పాట, నృత్యాలు, నాటకం, నృత్య ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ చూపరులను కట్టిపడేసారు. కరస్పాండెంట్ పండుగ ఉత్సాహాన్ని అభినందిస్తూ పిల్లల ప్రతిభను ప్రశంసించారు. వయిస్ ప్రిన్సిపాల్ నసీం మాట్లాడుతూ సంక్రాంతి అనేది సంప్రృతి పరంపరల పండుగ మాత్రమే కాదు, ఆనందం..ఐక్యతకు ప్రతీక ఆమె తెలిపారు. సంక్రాంతి సన్నిధిలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి సమూహ పిండి విందును ఆస్వాదించారు. పండుగ ఆహ్లాదకరమైన జ్ఞాపకాలను అందించడంతో పాటు, సమిష్టి చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. శ్రీ వివేకానంద పాఠశాల ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆనందభరితంగా ముగుస్తూ విద్యార్థుల హృదయాలలో వెలుగులు నింపాయి. ముందుస్తు సంక్రాంతి వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామాంజనేయులు, కావ్య, అంజలి, నీరజ, విశాలి, తదితరులు పాల్గొన్నారు.

# పివికెకె ఇన్స్టిట్యూట్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**అనంతపురం జనవరి 09 నవభూమి** సాంకేతిక విద్యా రంగంలో ఆధునికతను ప్రోత్సహిస్తున్న పి వి కె కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సంప్రదాయాల పరిరక్షణలోనూ అగ్రగామిగా నిలిచింది. ఈ క్రమంలో సంస్థ ప్రీ-సంక్రాంతి ఉత్సవాలను "సంక్రాంతి సంబరాలు" పేరుతో ఘనంగా నిర్వహించింది. గ్రామీణ భారతీయ సౌందర్యాన్ని, సంక్రాంతి పండుగ ప్రత్యేకతను విద్యార్థులుఅనుభవించడానికి ఈ కార్యక్రమం గొప్ప వేదికగా నిలిచింది. ఈ ఉత్సవాలను విద్యార్థి కార్యకలాపాల విభాగం మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ సంప్రదాయ ప్రకారం కొబ్బరికాయ కొట్టడంతో ప్రారంభమయ్యాయి. విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక నృత్య ప్రదర్శనల ద్వారా ఆవిష్కరించారు. వీటి ద్వారా వారు పండుగ ఆవిష్కారాన్ని సజీవంగా ఉంచారు. సంక్రాంతి యొక్క ముఖ్యత్వాన్ని, గ్రామీణ జీవన శైలిని ఆవిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యంగా నిలిచింది. భోగిమంటలు, డప్పు వాయిద్యాల సమ్మేళనంతో విద్యార్థులు, అధ్యాపకులు మధురమైన అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ" సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతిలో కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది రైతుల కష్టానికి గుర్తుగా మనం జరుపుకునే పర్వదినమని స్పష్టంగా తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరుపుకునే పాడి పశువుల పూజలు, గంగిరెద్దుల కళాకృతి, హరిదాసుల హరికథలు పండుగ మహిమాన్వితతను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా బండి రమేశ్ బాబు మాట్లాడుతూ, "సంక్రాంతి పండుగను విద్యార్థులకు సాంస్కృతిక పరంగా దగ్గర చేయడం ద్వారా మన సంప్రదాయాలను రక్షించుకోవడమే మా ఉద్దేశం," అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి జోర్దన మాట్లాడుతూ, "ఇటువంటి ఉత్సవాలు పాత తరం మరియు కొత్త తరాల మధ్య సంస్కృతిని మేళవించడానికి ఉపయుక్తంగా ఉంటాయి," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఏ ఓ డా. కె. మనోహర్ రెడ్డి, ఎస్ఏసీ కన్వీనర్ శ్రీ ది. ఆనంద్, డబ్ల్యూఈసీ కన్వీనర్ డా. ఏ. పావని, కో-కన్వీనర్లు శ్రీ మనోజ్ కుమార్, శ్రీమతి వై. మమత, హెచ్ అండ్ ఎస్ విభాగం అధిపతి డా. టి. నరసప్ప మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలి:ఫణి కుమారి



**చీమకుర్తి, జనవరి 9 (నవభూమి)** చీమకుర్తి పట్టణం లోని మెప్మా కార్యాలయం నందు గురువారం మెప్మా మేనేజర్ ఫణి కుమారి వంద రోజుల యాక్షన్ ప్లాన్ పై ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆర్పీలు డ్వాక్రా సంఘాలలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మహిళల జీవనోపాధి, కుటుంబ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఫణి కుమారి తెలియచేశారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఓ, డిఇఓ, ఆర్పీలు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపివీ వైరస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. డాక్టర్ కట్టా సాయి తేజ



**ఒంగోలు, జనవరి 9 (నవభూమి)** హెచ్.ఎం.పి.వీ వైరస్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కట్టా సాయి తేజ తెలిపారు. డాక్టర్ మాట్లాడుతూ.. హెచ్.ఎం.పి.వీ సోకిన వ్యక్తులు జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండటం తదితర లక్షణాలతో ఉంటారని తెలియజేశారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, అనారోగ్య సమస్యలు ఉన్న వ్యక్తులు తొందరగా ఈ వైరస్ ప్రభావానికి గురవుతారని పేర్కొన్నారు. వ్యాధి సోకిన వ్యక్తిని తాకినా, వైరస్ సంచరించిన ప్రదేశాలలో వస్తువులను తాకినా మరొకరికి ఈ వైరస్ సోకుతుందని తెలియజేశారు. ప్రజలు హెచ్.ఎం. పి.వి వైరస్ పై అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కోడిపందాలు పేకాటపై ఉద్యోగుల ఫ్లెక్సీ ప్రచారం



**దెందులూరు . జనవరి 9 నవభూమి** ప్రతి గ్రామంలో కోడిపందాలు పేకాట అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని గ్రామ గ్రామాన వీఆర్వోలు విలేజ్ సెక్రటరీలు ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేస్తున్నారు దెందులూరు తాసిల్దార్ డి సుమతి ఎంపీడీవో కే శ్రీదేవి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో విఆర్వోలు విలేజ్ సెక్రటరీలు ఫ్లెక్సీలను సచివాలయాలు వద్ద ఏర్పాటు చేశారు గ్రామాల్లో ప్రముఖకూ డళ్ళు బస్టాండ్లు హొటళ్లు వద్ద ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. జోగన్నపాలెం సచివాలయం వద్ద విఆర్ఓ రవి గ్రామ కార్యదర్శి శామ్యూల్ ఆనంద్ సచివాలయ సిబ్బంది ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

# 11న వడ్డే ఓబన్న జయంతి

- వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు
- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం జనవరి 09నవభూమి** రాష్ట్రంలో ఉన్న లక్షలాది జనాభా కలిగిన వడ్డెర్ల ఆరాధ్య దైవం తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా ప్రకటించినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి జనవరి 11న రాష్ట్ర పండుగల నిర్వహించాలని గత ఏడాది నవంబర్ 19 న అసెంబ్లీ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వడ్డెర్లకు మద్దతుగా ప్రస్తావించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వడ్డెర్ల ఆరాధ్య దైవం తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా గుర్తించాలని అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించింది. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితా,కూటమి ప్రభుత్వ ఉన్నతాధికారులు వేగంగా అడుగులు వేసి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వం జీఓ నెంబర్ 05 ను విడుదల చేసి జనవరి 11 న అన్ని జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా జరపాలని ఈ నెల 08.01.25 న అన్ని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. అడిగిన వెంటనే 50 రోజుల్లోనే వడ్డెర మనోభావాలు గుర్తించి జీవో జారీ చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు , డిప్యూటీ సీఎం పవన్ కు ,మంత్రి సవిత కు , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి రాష్ట్ర వడ్డెర కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడు వడ్డే ఓబన్నజయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి నందుకు రాష్ట్ర వడ్డెర్లందరూ కూటమిప్రభుత్వాన్ని ,ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ,ఈ ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రధాన కులాలైన వాల్మికుల ప్రత్యక్ష దైవం వాల్మీకి మహర్షి జయంతిని ,కురబలకు కనకదాస జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించిన విషయాన్ని గత రెండు మాసాల క్రితం అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గుర్తు చేసిన విషయం తెలిసిందే . వడ్డెర్ల దైవంగా భావించే వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించే విధంగా రాష్ట్ర అసెంబ్లీలో నవంబర్ 19 న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన వెను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,కూటమిప్రభుత్వానికి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ,రాష్ట్ర వడ్డెర కులస్తులు , సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు కొల్లకుంట్ల అంజినప్ప ,రాష్ట్ర టీడీపీ మీడియా ఇన్ ఛార్జ్ వెంకట రాముడు తోపాటు పలువురు టీడీపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు కి , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కి , ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ,ప్రభుత్వ రాష్ట్ర ఉన్నతాధికారులకు రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, వలిపీ శ్రీనివాసులు,పీట్ల సుధాకర్ , వల్లపు సోమశేఖర్,అంజనప్ప , ఎంపీటీసీశ్రీనివాసులు ,ప్రసాద్ , రామచంద్ర ,కుంచేపు శ్రీనివాసులు, ఇడగొట్టు ఆంజనేయులు ,వెంకటేష్, వైదేహి, పీట్ల మనోహర్ తోపాటు పలువురు టీడీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# తిరుపతి ఘటన నేపథ్యంలో డాకూ మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు

**అనంతపురం జనవరి 09 నవభూమి** అనంతపురంలో గురువారం సాయంత్రం జరగాల్సిన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దైంది. ఈ మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అభిమాన సంఘం నాయకులు గౌస్ మోద్దీన్, జగన్, శ్రీధర్ రాయల్ ఈ విషయాన్ని ప్రకటించారు. గురువారం ఉదయం ప్రీ రిలీజ్ ఈవెంట్ స్థలం వద్దకు ఎమ్మెల్యే దగ్గుపాటి తో పాటు అభిమాన సంఘాలు, ఇతర టిడిపి నాయకులంతా వచ్చి ఈ ప్రకటన చేశారు. తిరుపతి ఘటన నేపథ్యంలో హీరో బాలకృష్ణతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎంతో భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయని... అయితే తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేసినట్లు తెలిపారు. తిరుపతి ఘటనలో ఆరు మంది భక్తులు చనిపోవడం చాలా బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితుల్లో సినిమా ఈవెంట్ రద్దు చేసుకున్నట్లు ఆయన వివరించారు. సినిమా రిలీజ్ తర్వాత మరో కార్యక్రమం గురించి త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటిస్తుందని తెలిపారు. అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎక్కడికక్కడ ఆగిపోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోద్దీన్ మాట్లాడుతూ.. అనంతపురంలో జరగబోయే ఈవెంట్ కోసం కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశామన్నారు. అయితే ఇంతలోనే తిరుపతి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభిమానులు క్షమించాలని ఆయన అన్నారు. అభిమానులు ఎవరు అనంతపురం రావద్దని గౌస్ మోద్దీన్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు జగన్ మాట్లాడుతూ హీరో బాలకృష్ణ సినీ కెరియర్ కు 50 ఏళ్లు పూర్తయిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయన్నారు. బాలకృష్ణ హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమా వస్తుండడంతో అభిమానుల్లో చాలా సంతోషం ఉండేదని అన్నారు. అందుకే అనంతపురంలో ఈవెంట్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఓవైపు పోలీసులు, మరోవైపు అభిమాన సంఘం నాయకులు, ఇంకో వైపు చిత్ర యూనిట్ పెద్ద ఎత్తున ఈవెంట్ కోసం ఏర్పాట్లు చేశారన్నారు. కానీ ఇంతలోనే తిరుపతి ఘటన జరగడంతో బాలకృష్ణ ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్లు చెప్పారన్నారు. ఈవెంట్ రద్దైన విషయం కంటే తిరుపతిలో జరిగిన ఘటన చాలా బాధ కలిగించిందని జగన్ అన్నారు. బాలకృష్ణ లోకేష్ ఎంతో గొప్ప మనసుతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారని.. బాలకృష్ణ ఎంతో దైవభక్తి గల వ్యక్తని జగన్ గుర్తు చేశారు. మరోసారి అనంతపురంలో ఇలాంటి ఈవెంట్ జరుగుతుందని.. అభిమానులు ఎవరు నిరుత్సాహా పడవద్దని సూచించారు. త్వరలోనే అనంతపురంలో మరో భారీ ఈవెంట్ నిర్వహిస్తామని జగన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, టిడిపి రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రమణ్యం, బుగ్గయ్య చౌదరి, గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి నాయకుడు రాంప్రసాద్, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు చిరంజీవి టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రియదర్శినీ బాలవిహార్ బొమ్మల కొలువు



**కొత్తపేట నవభూమి:**సంక్రాంతి సందర్భంగా పియదర్శినీ బాలవిహార్ లో ఏర్పాటు చేసిన మెగా బొమ్మల కొలువును స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రియదర్శినీ బాలవిహార్ వ్యవస్థాపకులు దివంగత అద్దంకి కేశవరావు విగ్రహానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలనంతో దైవారాధన చేసారు. తెలుగు వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఇంత పెద్ద బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ కుటుంబ సభ్యులను, బొమ్మల కొలువు విశిష్టతను వివరించిన చిన్నారులు అనురాగ్, గ్రేసీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసు, ముత్యాల బాబ్జీ, విళ్ళ మారుతీ ప్రసాద్, దేవపాటి వెంకటేశ్వర రావు, కాసా విద్యా సాగర్, చోడపనీడి భాస్కర రావు, కోట్ల విశ్వేశ్వరరావు, బండారు వీరన్న కాపు, చిలమర్తి శ్రీనివాసు, ఎలిశెట్టి ప్రభాకరరావు, తమ్మన సాయి ప్రసాద్, ముద్రగడ ఫణి, అన్యం మునీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. చిన్నారులందరు తెలుగు తనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. ఈ బొమ్మల కొలువును మరో మూడురోజులు (10, 11, 12 తేదీలు) అందరి సందర్శనార్థం ఉంచుతామని ప్రియదర్శినీ బాలవిహార్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు.

## సర్వాంగ సుందరంగా సూర్యలంక బీచ్

### కలెక్టర్ వెంకటమురళి

**బాపట్ల – నవభూమి :** సూర్యలంక బీచ్‌ని సర్వాంగ సుందరంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.బాపట్ల,సూర్యలంక బీచ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యలంక బీచ్ కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదన్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి, సముద్ర స్థానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారన్నారు. బీచ్‌ని అభివృద్ధిపరిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. బీచ్‌ని పచ్చదనంతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీచ్ లో ఎకరానికి 160 మొక్కలు చొప్పున 7 ఎకరాల్లో 1120 కొబ్బరి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మొక్కలు నాటడానికి రూ 10 లక్షల నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. అంత మాత్రమే కాకుండా మొక్కలను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.గ్లోరియా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ మహేష్ కుమార్. ఎస్పీ కృష్ణారావు

**అమలాపురం. జనవరి9.( నవభూమి జిల్లా ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు రెవెన్యూ, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం. నిర్వహించి. కోడి పందేల నిర్వహణను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోడిపందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గేమింగ్ చట్టం 1974, జంతు హింస నివారణ చట్టం 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి కోడిపందేలు నిర్వహించకుండా సంబంధిత బృందాలు ప్రత్యేక దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా రికార్డింగ్ డాన్సులు నిర్వహించరాదని.. రికార్డింగ్. డ్యాన్సులు నిర్వహిస్తే ఆయా ప్రైవేటు స్థలాలను జప్తు చేసే విధంగా రెవెన్యూ చట్టాల ప్రకారం అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ప్రభల తీర్థాలు నిర్వహించే జగ్గన్న తోట, అంబాజీపేట, శివకోడు తదితర ప్రాంతాలలో జనం రద్దీ కారణంగా తొక్కిసలాట జరగకుండా సంబంధిత మేనేజ్మెంట్ కమిటీలు తగిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మేనేజ్మెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి ,ఈ పిడిసిఎల్, అగ్నిమాపక అధికారులు, ఎంపీడీవోలు ఈవోపీఆర్డీలతో కూడిన మండల స్థాయి బృందాలను నియమించి సంబంధిత ప్రభల తీర్థాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కోడి పందేలు జరుగుతాయని ముందస్తు సమాచారం ఉన్న ప్రాంతాలలో 144 సెక్షన్




అమలు చేసేలా సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయ పద్ధతులలో సంక్రాంతి నిర్వహించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. . అనంతరం. జిల్లా ఎస్పీ డి కృష్ణ రావు మాట్లాడుతూ గతంలో కోడిపందాలు నిర్వహిస్తూ పట్టుబడిన సుమారు 785 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు జిల్లాలో ఎక్కడా కోడిపందాల నిర్వహించకూడదని నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతి. అమలాపురం కొత్తపేట. రామచంద్రపురం. రెవిన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి. శ్రీకర్. అఖిల అమలాపురం డి.ఎస్.పి టీఎస్ ఆర్కే ప్రసాద్. తదితరులు . పాల్గొన్నారు

### జిల్లాలోని రహదారుల ప్రమాదాల

# నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి

◆ **రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడంపై ఏజెన్సీ లతోఆడిట్ నిర్వహించాలి.కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం. జనవరి9(నవభూమి ప్రతినిధి)** జిల్లాలోని జాతీయ రహదారులపై రహదారులను నిర్మిస్తున్న సంబంధిత ఏజెన్సీలు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించడంపై ప్రైవేట్ ఏజెన్సీ తో ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారులలో రహదారులను నిర్మిస్తున్న సంబంధిత ఏజెన్సీలు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై ప్రైవేటు ఏజెన్సీ తో ఆడిట్ నిర్వహించి 20 రోజులలోపు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై చాలా ప్రదేశాలలో సైన్ బోర్డులు కనిపించడం లేదని.. వాటిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లలో ప్రమాదాలను నివారించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన జంక్షన్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనుభవం ఉన్న ట్రాన్స్పోర్ట్ ఇంజనీర్లతో సర్వే నిర్వహించి ప్రమాదాలు జరగడానికి కారణాలను అన్వేషించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసు. కోవాలనిఈతకోట నుంచి పి గన్నవరం వరకు బ్యాంకు కెనాల్ రోడ్డు మీద ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో సంబంధిత రహదారుల మీద క్రాష్ బ్యారియర్స్ ను నిర్మించే అంశాన్ని పరిశీలించాలని. జిల్లా లో కాలువలు, డ్రైన్లు పక్కన ఉన్న రాష్ట్ర,జాతీయ రహదారులు ఎన్ని ఉన్నాయో నివేదిక ఇస్తే ఆయా వివరాలను ఆర్ అండ్ బి కార్యదర్శి కి పంపి సంబంధిత రోడ్లమీద రహదారి భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు కావలసిన నిధులను మంజూరు చేయించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని 2024 సంవత్సరంలో జిల్లాలో సుమారు 449 రోడ్డు ప్రమాదాలు జరిగాయని ..వీటి లో 23 ప్రాంతాలలో ఎక్కువ ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో వాటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించామని అధికారులు కలెక్టర్కు వివరించారు. 23 బ్లాక్ స్పాట్లలో ఆర్ అండ్ బి, రవాణా ,సంబంధిత రోడ్ల ప్రాజెక్టు డైరెక్టర్లు సందర్శించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసు కోవా లని జిల్లాలోని అన్ని రోడ్లలో పక్కన ఉన్న పొదలను తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని. జిల్లాలో ఇరుకుగా ఉన్న ఈదరపల్లి బ్రిడ్జి , అమలాపురం డంపింగ్ యార్డ్ సమీపంలోని బ్రిడ్జి , నల్ల వంతెన ఎర్ర వంతెన తదితరాలను విస్తరించేందుకు లేదా ప్రత్యాన్మాయంగా వంతెనలు నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను రూపొందించి సాయిల్ ఎనాలసిస్ చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు గుర్తించడానికి అవసరమైన పరికరాల కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక పంపాలన్నారు. జాతీయ రహదారులలోని వంతెనల మీద సోలార్ లైటింగ్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధిక లోడు తో నడుస్తున్న వాహనాల కారణంగా రోడ్లు చిద్రం అయిపోతున్న నేపథ్యంలో అధిక లోడుతో నడుస్తున్న వాహనాలపై రవాణా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ ఏవీఆర్పిబి ప్రసాద్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రాము, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాస్ ,డిఎంహెచ్వో ఏం దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కే కార్తీక్, పంచాయతీరాజ్ డి ఈఈ ఏ రాంబాబు,జాతీయ రహదారి 216 ,216%ూ% ల అధికారులు, తదితరులు



# మేలుకొలుపులో పాల్గొన్న మహిళలు చిన్నారులు



**మాడుగుల జనవరి 9 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి భక్త బృందం ఆధ్వర్యం లో మేలుకొలుపు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ మేలుకొలుపు కార్యక్రమంలో ముఖ్యంగా చిన్నారులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రతి రోజూ తెల్లవారు జామున 5 గంటల నుంచి 6 గంటల వరకు పుర వీధుల్లో భక్తి శ్రద్ధలతో స్వామి వారి భక్తి గీతాలు పాడుతూ , ముక్కోటి దేవతలను మేలు కోలుపుతూ , హిందూ ధర్మం కోసం ప్రసారం చేస్తున్నారు.ప్రతి రోజూ లాగే గురువారం కూడా పుర వీధుల్లో భక్తి శ్రద్ధలతో పాటలు పాడి , బస్టాండ్ ఆవరణ లో మానవహారం కూడా చేపట్టారు.

# నగరంలో షేక్ ఫాతిమా జయంతి వేడుకలు



**మామిడికుదురు. జనవరి 9.నవభూమి.** మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతిని పురస్కరించుకుని నగరం గ్రామంలో ముస్లిం సమైక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం షేక్ ఫాతిమా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు షేక్ ఫాతిమా చేసిన సేవలను కొనియాడారు అనంతరం ఉపాధ్యాయురాలు సయ్యద్ నూర్జహాన్ బేగం ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి మొహిద్దీన్ .సయ్యద్ . రూహి. అబ్బాసి బేగం. గులాం అస్కరి కాషాణి మహమ్మద్ అలీబేగ%శీ% .తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి సిబ్బందికి ఉపాధి పనులపై సాంకేతిక శిక్షణ

**మాడుగుల జనవరి 9 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో ఉపాధి పనులపై క్షేత్ర స్థాయి సిబ్బంది కి మరింత అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ లో క్షేత్ర స్థాయి లో కొలతల పై తగు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మాడుగుల , చీడికాడ , బుచ్చయ్య పేట మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్స్ , టెక్నికల్ అసిస్టెంట్స్ , ఈ సి ఎస్ , ఏపీఓ లు , క్లస్టర్ ఏపి డి బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ రాజ్యాంగం...ఇతర దేశాలకూ ఆదర్శం

- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ
- ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకం అమలులోనూ వైసీపీ మోసం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్






**అమరావతి, జనవరి 9 (నవభూమి)** సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 సంక్షేమ డైరీని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి అంజలి ఘటించిన అనంతరం.. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అంబేడ్కర్ వంటి మహోన్నత వ్యక్తి స్ఫూర్తితో డైరీ ఆవిష్కరణలు వంటి మంచి కార్యక్రమాలు అసోసియేషన్ చేపట్టడం అభినందనీయమన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని భారతదేశం అమలు చేస్తుంటే... భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తితో అనేక దేశాలు తమ రాజ్యాంగాలను రచించుకోవడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కారానికి క్రుషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వేళలా ఉద్యోగులకు సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నష్టాల ఊబిలోకి తోసి.. నాశనం చేసిందని తెలిపిన మంత్రి గొట్టిపాటి, కూటమి ప్రభుత్వ హయాంలో.. సంస్కరణల అమలుతో విద్యుత్ శాఖను మరలా గాడిలో పెడుతున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థ పునర్వైభవం కోసం ఉద్యోగులూ తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగులూ.... వినియోగదారులూ... గత వైసీపీ ప్రభుత్వ బాధితులే ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన పలు సమస్యలను కొందరు ఉద్యోగులు మంత్రి గొట్టిపాటి ద్రుష్టికి తీసుకు వచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి... ఉద్యోగుల అభిప్రాయం మేరకు త్వరలోనే జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)తో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాల కోసం ధర్నాలు చేశారని, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఉద్యోగస్తులకు ఆ ఇబ్బంది లేదని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ద్వారా బిల్లులు తగ్గే అవకాశం ఉన్నా ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టని వైసీపీ ప్రభుత్వం, కరెంటు బిల్లుల పేరిట వినియోగదారులపై భారీగా విద్యుత్ భారం మోపిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందాల్సిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వైసీపీ ప్రభుత్వం మాయ చేసి... వారిని మోసం చేసిందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి సమస్యలను అయినా వెంటనే పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వంలో చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు దాటినా కొన్ని ప్రాంతాల్లో ఇంకా విద్యుత్ అందుబాటులోకి రాలేదని, అటువంటి ప్రాంతాలకు కూడా పునరుత్పాదక విద్యుత్ ద్వారా వెలుగులు నింపుతున్నామని చెప్పారు. అటువంటి ఒక తండాలోని సుమారు 1550పైగా కుటుంబాలకు మొదటిసారి విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపిన మంత్రి గొట్టిపాటి శు క్రవారం తండాకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరీతో పాటు ఏపీ స్టేట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ విద్యుత్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్, ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కేలండర్లతో పాటు టేబుల్ కేలండర్ ను కూడా మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రిడ్ డైరక్టర్ ఏకేవీ భాస్కర్, హెచ్ ఆర్ డైరక్టర్ పి నవీన్ గౌతమ్, వీటీపీఎస్ ఓఅండ్ఎమ్ సీఈ టి నాగరాజు, వివిధ విభాగాలకు చెందిన సీఈలు పద్మ సుజాత, శైలజతో పాటు అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్ శివకుమార్, కార్యదర్శి ఏవీ కిరణ్, డైరీ కమిటీకి చెందిన పీ సోలోమన్ రాజ్ తో పాటు పలువురు ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీ బడ్జెట్ ఆమోదం

**శ్రీకాకుళం – నవభూమి :** జిల్లాపరిష త్‌కు గత ఏడాది వచ్చిన ఆదా యం, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, చేపట్టిన వ్యయం పరిగణనలోకి తీసు కుని 2025–26 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ప్రవేశపె ట్టిన బడ్జెట్‌ను సభ్యులు ఏక గ్రీవంగా ఆమోదించారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన బుధవారం బడ్జెట్ సమావేశం జరిగింది. జడ్పీ సహా పీఐయూ, పంచాయతీరాజ్, పీఆర్ఐ శ్రీకాకుళం, టెక్కలి, పాలకొండ డివిజన్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించి 2025–26 సంవత్సరానికి గాను మొత్తం అంచనా బడ్జెట్‌లో రూ.1580.59 కోట్లు రాబడిగాను, రూ.1462.20 కోట్లు ఖర్చులుగా చూపించారు. రూ.118.38 కోట్లు మిగులు బడ్జెట్‌గా పొందుపరిచారు. అలాగే అన్ని పద్దుల కింద 2024–25 సంవత్సరానికి గాను సవరణ బడ్జెట్‌లో రాబడి రూ.1411.55 కోట్లు కాగా, ఖర్చు రూ.1306 కోట్లుగా చూపించారు. అంతిమంగా రూ.105.22కోట్ల నిల్వగా చూపించారు. సభ్యులంతా అంశాల వారీగా చర్చ నిర్వహించి బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా, డిప్యూటీ సీఈవో డి.సత్యనారాయణ, జడ్పీ ఉపాధ్యక్షురాలు పాలిన శ్రావణి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశికి జిల్లాలో పటిష్ట బందోబస్తు

## ఎస్పీ తుషార్‌డూడి



**బాపట్ల - నవభూమి :** ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవలసిన ముందస్తు భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శుక్రవారం వేకువజాము నుండే దేవాలయాల వద్ద, పరిసర ప్రాంతాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడిరగ్ ఏర్పాటు చేసుకొవాలన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఆలయ పరిసరాలలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

# చిన్నారి యువన్‌కు ఎమ్మెల్యే వేగేశన ఆశీస్సులు



**బాపట్ల - నవభుమి :** మండలంలోని కంకటపాలెం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు రావిపూడి నాగమల్లేశ్వరరావు మనవడు యువన్ రెండవ పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే మంతెన అనంత వర్మ,బాపట్ల మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు మానవ విజేత,తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

## జై బీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య



**బాపట్ల - నవభూమి :** తిరుమల వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల నేపథ్యంలో తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురిచేసిందని జై బీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని పర్రె కోటయ్య డిమాండ్ చేశారు.ఈ ఘటనపై విచారణ జరిపించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని,మృతుల కుటుంబాలకు టీటీడీలో శాశ్వత ఉద్యోగం కల్పించాలని,గాయపడిన వారికి మెరుగైన వైద్యం కల్పించి,ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇటువంటి అవాంచనీయ ఘటనలకు తావీయకుండా టీటీడీ మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం,టీటీడీ అండగా ఉండాలని కోరారు.

## ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కింద ఎంపికైన చీరాల కుప్పడం

# చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేకత

◆ **క్షేత్రస్థాయి పరిశీలన చేసిన కేంద్రబృందం**



**బాపట్ల - నవభూమి :** ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కింద ఎంపికైన చీరాల కుప్పడం చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేకత ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడం చీరలు ఎంపికైన నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలన కొరకు కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడిరగ్రా గురువారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. కేంద్ర బృందం సభ్యులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, కలెక్టర్ కలిసి పరిశీలించారు. అనంతరం పిపిటి ద్వారా చీరాలలో చేనేత వస్త్రాల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై చేనేత జౌళిశాఖ అధికారులు కేంద్ర బృందానికి నివేదిక అందజేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చీరాల పేరాల ఉద్యమ ప్రాశస్త్యాన్ని కేంద్ర బృందం సభ్యులకు అధికారులు వివరించారు.మినీ ముంబాయిగా ప్రాచుర్యం పొందిన చీరాల ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి కోరారు. బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకిస్తూ ప్రారంభమైన స్వాతంత్ర ఉద్యమంలో చీరాల నుంచి స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారని చెప్పారు. విదేశీ వస్త్రాలను వ్యతిరేకించాలని మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని వివరించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందన్నారు. 16,368 మంది చేనేత కార్మికులు మగ్గాలానే ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. చేనేత సహకార సంఘాలలో 7,850 మంది చేనేత కార్మికులు సభ్యులుగా ఉన్నారని వివరించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడం చీరలను ఎంపిక చేసి అధికారికంగా ప్రకటిస్తే చేనేత కార్మికులను మరింత ఆదుకున్నట్లు అవుతుందన్నారు. చేనేత కార్మికులకు కేంద్రం నుంచి రాయితీలు, బహుళ ప్రయోజనాలు కల్పించేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.చేనేత కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంతవరకు కృషి చేస్తుందని చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు వనిజ తెలిపారు. 50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ ప్రతినెల రూ.4వేలు చొప్పన రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు. సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న చేనేతలందరికీ వివిధ రాయితీలు కల్పిస్తుందన్నారు. కుటుంబం మొత్తం నిరంతరం కష్టపడి పనిచేసినా వారికి చాలినంత కూలీ రావడంలేదని వివరించారు. కుప్పడం చీర తయారీకి ముగ్గురు వ్యక్తులు కలిసి పని చేయాల్సిందేనని, మూడు రోజులు కష్టపడినా కనీస కూలి డబ్బులు రావడం లేదని బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సంయుక్త సంచాలకులు కె.కన్నబాబు, జిల్లా సహాయ సంచాలకులు కె నాగమల్లేశ్వరరావు, డీఓలు వెంకటేశ్వర్లు, చేనేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సుస్తిర జీవనోపాదుల

# అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**బాపట్ల - నవభూమి :** మహిళా సంఘాల సుస్తిర జీవనోపాదుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కర్లపాలెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమన్వయంతో ఆర్థిక స్వావలంబన ఋణ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని డ్వాక్రా మహిళాలతో కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదరిక నిర్మూలనే ప్రదాన లక్ష్యంగా డ్వాక్రా సంఘాల విస్తరించి మహిళా కుటుంభాల తలసరి ఆదాయం లక్షకి మించి,నెలకు కనీసం రూ.10,000 ఆదాయం పొందే విధంగా సుస్థిరమైన జీవనోపాదుల కల్పనే ప్రధాన లక్ష్యం అన్నారు.స్వయం సహాయక సంఘాలలో నిరుపేద మహిళలను గుర్తించి వ్యవసాయం వ్యవసాయేతర రంగాలలో ఉన్న జీవనోపాధిని మెరుగుపరచడం,కొత్త జీవనోపాధిని గుర్తించడం,మిశ్రమ జీవనోపాధికి ప్రోత్సహించడం ముఖ్యమన్నారు. ఉత్పత్తి వ్యాపారం సేవలు లాంటి కార్యక్రమాలపై ఆసక్తి కలిగించి అవసరమైన ఆర్థిక నిధులు సమకుర్చుకోనుటకు బ్యాంకు ,ఇతర ప్రభ్వు సంస్థ లనులను అనుసందానము చేసి ప్రతి మహిళా వ్యాపార,సాంకేతిక ఉత్పత్తి,సేవరంగాలలో ముందుండే విధంగా తీర్చిదిద్దటమే ప్రదానలక్ష్యం అన్నారు.ప్రభుత్వ కల నిజం చేసి ప్రతి మహిళాని లక్షాధికారి కావాలన్నారు.బ్యాంకు ఋణం 43 సంఘాలకు రూ.7.47 కోట్లు లఖ్ పతి దిది జీవనోపాది రుణాలు 110 మందికి రూ.1.20 కోట్లు స్త్రినిది రుణాలు 150 మంది సభ్యులకు రూ.1.50 కోట్లు మొత్తం రూ.10.17 కోట్లలు నమూనా చెక్కు మహిళలు సంక్రాంతి శుభాకాంక్షలతో అందజేశారు.ఈ కార్యక్రమం అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ శివకృష్ణ బ్యాంకు మేనేజర్‌లు యూనియన్ బ్యాంకు మానస,సి.జి.జి.బి బ్యాంకు మురళీ కృష్ణ

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**

ఇండియన్ బ్యాంకు రత్నజ్యోతిలకు ఎమ్మెల్యే దుశ్యాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమలో ఎం.ఆర్.ఓ కేవిబిటి సుందరమ్మ,ఎంపిడిఓ అద్దురి శ్రీనివాసరావు,కర్లపాలెం మండలం జనసేన అధ్యక్షులు శ్రీకృష్ణ,పార్లమెంట్ సమన్వయకర్త నక్కల వెంకట స్వామీ,మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు,మహిళా పార్టీ అధ్యక్షురాలు సునీత,ఎంపిటిసి పఠాన్,సిబ్బంది శివ కోటేశ్వరరావు,రాఘవ అకౌంటెంట్ లక్ష్మి విఓఎలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

